# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 104 | వరంగల్ | గురువారం, 01 జనవరి 2026 | పేజీలు : 02




# బహుజనుల పురాణమే బసవపురాణం

- తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుడు
- సోమనాథుడి రచనలు విశ్వవ్యాప్తం
- కన్నుల పండువగా సోమనాథ కళా పీఠం పురస్కార ప్రదానోత్సవం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాల్కురికి సోమనాథుడు రచించిన బసవపురాణం బహుజనుల పురాణమని శ్రీలేఖ సాహితీ సంస్థ అధ్యక్షులు డాక్టర్ టి. శ్రీరంగ స్వామి అన్నారు. సోమనాథ కళాపీఠం పురస్కారాల ప్రదానోత్సవం బుధవారం జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో సోమనాథ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ అధ్యక్షతన కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమనాథుడు 12వ శతాబ్దానికి చెందిన గొప్ప తెలుగు కవి అని, బహుభాషా కోవిదుడని, వీరశైవ మత వ్యాప్తికి కృషి చేసినారని అన్నారు. తెలుగు, కన్నడ సంస్కృత , మరాఠీ, తమిళ భాషలో పాండిత్యం సంపాదించారని తను రచించిన బసవపురాణం, పండితారాధ్య చరిత్ర వంటి గ్రంథాలతో తొలి కావ్యాలు రచించి వీరశైవ సిద్ధాంతాలను ప్రచారం చేశారని అన్నారు. గ్రాంధిక భాషకు భిన్నంగా సామాన్యులకు అర్థమయ్యేలా జన భాషలో రచనలు చేసి తెలుగు సాహిత్యంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని అన్నారు. వర్ణ వ్యవస్థను ఆచారాలను వ్యతిరేకించి భక్తి మార్గాన్ని సమానత్వాన్ని బోధించారని అన్నారు. వీర శైవభక్తిని సామాజిక సమానత్వాన్ని ప్రజలకు చేరడంలో కీలక పాత్ర పోషించి ఒక విప్లవ కవి, రచయితగా నిలిచారని కొనియాడారు.ఈ మట్టి పరిమళాలలో సోమనాథుడి తత్వం ఉందని అవి అంది పుచ్చుకుని యువత సాహిత్య రంగంలో ముందుకు సాగుతోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో సోమనాథుడి స్ఫూర్తితో ఎన్నో బహుజన, సామాజిక, సమానత్వ పోరాటాలు జరిగాయని తెలిపారు. అనంతరం పురస్కార ప్రదానోత్సవం జరిపారు. సోమనాథ సాహిత్య పురస్కారం డాక్టర్ దివాకర్ల రాజేశ్వరి, సోమనాథ సామాజిక శోధన పురస్కారం డాక్టర్ పండితారాధ్యుల సీత, సోమనాథ రంగస్థల పురస్కారం మోహన్ సేనాపతి, పందిళ్ళ శేఖర్ బాబు రాజయ్య శాస్త్రి స్వచ్ఛంద భాషా సేవా పురస్కారం కోడిహల్లి మురళీ మోహన్, వీరమనేని చలపతిరావు సాహిత్య పురస్కారం డాక్టర్ చెన్నమనేని పద్మ, బండారు తమ్మయ్య సాహిత్య పురస్కారం డాక్టర్ దామెర వెంకట సూర్యారావు, డాక్టర్ రాపోలు సోమయ్య ప్రతిభా పురస్కారం బొడిగె సూర్య ప్రకాష్, పద్య ప్రవాహ బిరుదును డాక్టర్ కె బాలస్వామి లకు, అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ సత్తెనపల్లి బాబు రచించిన వీరశైవ సాహిత్యం సామాజిక దృక్పథం, డాక్టర్ కె. బాల స్వామి రచించిన ఓం నమ: శివాయ గ్రంథాలను ఆవిష్కరించి సాహితీ వేత్తలకు అందించారు. హైదరాబాద్ కు చెందిన కుమారి వైట్ల స్నిషిక, స్థానిక సిద్ధార్థ విద్యాలయ విద్యార్థిని పెందోట శ్రేష్ఠల కూచిపూడి స్వాగత నృత్యం విద్యార్థినులు పఠించిన సోమనాథుని పద్యాలు, ప్రదర్శించిన జానపద నృత్య అలరించాయి. ఈ కార్యక్రమంలో బసవకృప పత్రిక సంపాదకుడు ప్రొఫెసర్ ఆవుటి జగదీష్, తెలంగాణ హైకోర్టు న్యాయవాది హేరూర్ విజయకుమార్ దంపతులు, దేవస్థాన ఈ.ఓ భాగం లక్ష్మీ ప్రసన్న, వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు సంకటాల సోమేశ్వర్, పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్, దేవస్థానం మాజీ అధ్యక్షుడు ఎ. సోమేశ్వర్ రావు, సోమనాథ కళా పీఠం ఉపాధ్యక్షులు డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ, కార్యదర్శి ఇమ్మడి దామోదర్, సంయుక్త కార్యదర్శులు జక్కుల ఊర్మిళ రవీందర్, మామిండ్ల రమేష్ రాజా, కోశాధికారి రాపాక విజయ్, కార్యవర్గ సభ్యులు రాపాకా రమేష్, బజ్జూరి వేణు గోపాల్, డాక్టర్ రాపోలు వెంకటేశ్వర్లు, గుమ్మడిరాజుల సాంబయ్య, మెరుగు మధుసూదన్, గూడూరు లెనిన్, మార్గం సాయి సందేష్ తేజ, సిద్దార్థ విద్యాలయం కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళ, ఉపాధ్యాయులు జీవంజి దామోదర్, బుర్రి జయలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుకు సన్మానం

పాలకుర్తి వాణి, స్టేషన్ ఘన్‌పూర్: స్టేషన్ఘన్పూర్ మండలం తాటికొండ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన మారపాక సృజన శ్రీనివాస్ దంపతులను తాటికొండ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బేతి మంజుల ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తాటికొండ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తోడ్పడగలరని ప్రధానోపాధ్యాయులు మరియు చైర్మన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్ర, లింగ మూర్తి, రంజిత్ కుమార్, రవీందర్, సలావుద్దీన్ పీడీ గిరెడ్డి ప్రమోద్ రెడ్డి రవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.




## సోమన్న ఆలయానికి పెరిగినా ఆదాయం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో 2026 సంవత్సరం కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్క (అభిషేకం పూజ సామాగ్రి మినహాయించి), దేవస్థానమునకు వాహనం పూజా సామాగ్రి సప్లై చేయు లైసెన్స్ కోసం నిర్వహించిన బహిరంగ వేలం పాట ద్వారా రూ.26,20, 000లక్షలు దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. బుధవారం ఆలయంలోని కళ్యాణమండపంలో కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్క (అభిషేకం పూజ సామాగ్రి మినహాయించి)దేవస్థానమునకు వాహనం పూజా సామాగ్రి సప్లై చేయు లైసెన్స్ కోసం బహిరంగ వేలం పాట నిర్వహించారు. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన నెమరుగొమ్ముల శ్రీనివాసరావు రూ.26,20,000 లక్షల హెచ్చు పాట పాడి కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్కుదక్కించుకున్నారు. గత ఏడాది కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు ద్వారా రూ.25,50,000 ఆదాయం రాగా ఈ ఏడాది అధనంగా రూ.70,000 ఆలయానికి ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. సరైన పాట రాకపోవడంతో తలనీలాలు వేలమును వాయిదా వేసినట్లు ఈఓ తెలిపారు. వేలంపాటలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ , సర్పంచ్ కమ్మగాని విజయ, సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న డివిఆర్ శర్మ పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మొండి బకాయి దారుల నుండి 10 లక్షల డీడీలు జప్తు**

పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రావలసిన వివిధ టెండర్ల మొండి బకాయి దారుల నుండి రూ. 10 లక్షల డీడీలను ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న బుధవారం జప్తు చేశారు. గతంలో ఆలయానికి బకాయి ఉన్న టెండర్ దారులు బినామీ పేర్లతో వేలం పాటలో పాల్గొన్నారు. ఇద్దరికి సంబంధించిన రెండు ఐదులక్షల డిడిని ఈవో జప్తి చేశారు. ఆలయానికి కొన్ని సంవత్సరాలుగా బకాయి ఉన్న మొండి బకాయి దారి నుండి నెల రోజుల్లోనే సుమారు 11,00,000 వరకు ఈవో రికవరీ చేశారు.



## ఎన్నికల పనులు, ఏర్పాట్ల పరిశీలన

**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) పింకేష్ కుమార్ బుధవారం జనగామ మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న ఎన్నికల సంబంధిత పనులను పరిశీలించారు. ఓటర్ల వార్డ్ మ్యాపింగ్, పోలింగ్ స్టేషన్ మ్యాపింగ్ పనుల పురోగతిని సమీక్షించారు. ఓటరు జాబితాల్లో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి వార్డుకు సంబంధించిన ఓటర్ల వివరాలు సక్రమంగా మ్యాప్ కావాలని, ఎన్నికల నిర్వహణకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని అధికారులకు స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు.



## వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్

**పాలకుర్తి వాణి, జనగామ :** సదరమ్-UDID పెండెన్సీ అంశాలపై రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (SERP) సీఈఓ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ (జూమ్ మీటింగ్)లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. సదరమ్ అంచనాలు, UDID కార్డుల పెండింగ్ కేసులు, ఆన్‌లైన్ అప్లోడింగ్, డెమోగ్రాఫిక్ వివరాల సవరణ, స్లాట్ బుకింగ్ హాజరు లేమి, వైకల్యం అంచనాకు హాజరుకాని కేసులు, అప్డేట్ సదరమ్ కేసులు, అలాగే UDID వెయిటింగ్ లిస్ట్ అంశాలపై విపులంగా చర్చించారు.

## యాప్ లేకుండా యూరియా పంపిణీ చేయాలి

### బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి



**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు విధానం ద్వారా రైతులు ఇబ్బంది పడుతున్నారని జనగామ జిల్లా బిఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ యూరియా బస్తాలు సరఫరా చేయడం చేతకాని రేవంత్ సర్కార్ అని,స్మార్ట్ ఫోన్లు వాడడం రాని రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్ అని,రైతులకు యూరియా సరఫరా యాప్ ద్వారా కాకుండా నేరుగా సులభంగా చేయాలని,యాప్ వల్ల కలిగే ఇబ్బందులను తొలగించి రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చూడాలని,ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను వీడనాడీ వ్యవసాయానికి మద్దతుగా నిలువాలన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341